




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 05 డిసెంబర్ 2025

# అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు..

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-పోడు భూములలో 11 కేవి లైన్ ఇన్సులేషన్‌కు ప్రతిపాదనలు
-వైల్డ్ లైఫ్ సంరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి
-కోతుల సమస్య పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి
-అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2లో


## గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సజావుగా సాగాలి ..

-పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్ సెక్టర్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా గ్రామపంచాయతీ ఎన్నికల బందోబస్త్ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వ కుండా.. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భ యంగా వినియోగించుకునేలా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను

2లో



6లో

# సర్పంచ్‌ల బరిలో 476 మంది

**ఖమ్మం, డిసెంబర్ 4( సూర్య బ్యూరో):**
స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన తర్వాత 192 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 476 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవుల కోసం బరిలో

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి వసుంధర యాదవ్



2లో

## కలెక్టరేట్ లో ప్రతిష్టాపనకు సిద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహం...

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-చివరి దశలో నిర్మాణ పనులు.. తుది మెరుగులు దిద్దుకుంటున్న దిమ్మెలు
-కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యిందని, విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తూ చివరి దశకు చేరాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ ఆవరణ నందు ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. కలెక్టరేట్ కు మరింత ఆకర్షణ వచ్చే విధంగా విగ్రహ

2లో

## బెదిరించారా.... ప్రలోభాలకు గురి చేశారా...!

-ఏకగ్రీవాల పై ఎన్నికల సంఘం ఆరా...
-క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించిన అధికారులు



2లో

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్




2లో

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-పంచాయతీ ఎన్నికలపై ఎన్నికల కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2లో

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం....

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలని అన్నారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలని అన్నారు.మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 నాడు, రెండవ విడత వారికి 12 నాడు, మూడవ విడత వారికి 15 నాడు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల ఆక్రమణ ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దు..

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జిల్లాలోని అటవీ భూముల ఆక్రమణకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ంచవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి కాల్వల నిర్మాణానికి అవసరమైన అటవీ భూముల సేకరణ నిమిత్తం అటవీ శాఖకు ప్రత్యామ్నాయ భూ కేటాయింపు కోసం గిరిజన కార్పోరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 100 ఎకరాలు బదిలీ చేసేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూమిని గుర్తించి 15 రోజులు గడిచినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గిరిజన కార్పొరేషన్ సొసైటీ భూములకు సంబంధించి ప్రత్యేకంగా సర్వేయర్ లను కేటాయించి భూముల సర్వే వెంటనే చేపట్టాలని, సోమవారం నాటికి 100 ఎకరాల భూమి సిఏ కోసం బదలాయింపు ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పోడు భూముల పట్టా పొందిన కొంత మంది రైతులను మభ్యపెట్టి సమీపంలో ఉన్న అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందుతుందని, రెవెన్యూ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఇంచు అటవీ భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. వైల్డ్ లైఫ్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అటవీ జంతువులను వేటాడితే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. పోడు భూముల పట్టా ఉన్నవారు ఎవరైనా అడవి జంతువుల వేటకు పాల్పడిన, అటవీ భూముల ఆక్రమణకు ప్రయత్నించిన గతంలో జారీ చేసిన పట్టా రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ ప్రాంతంలో పోడు భూములలో 11 కేవి లైన్ లలో ప్రాధాన్యత క్రమంలో ఇన్సులేట్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. నీలాద్రి అర్బన్ పార్క్ పక్కన ఉన్న సింగరేణి కాలరీస్ బ్లాస్టింగ్ సమయంలో జింకలు పార్క్ కాంపౌండ్ దూకి రోడ్డు పైకి వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నాయని, పార్క్ కాంపౌండ్ వాల్ ఎత్తును వీలైనంత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, ఎఫ్.ఆర్.ఓ. దగ్గర ఉండి అవసరం మేరకు నిర్మాణ పనులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నీలాద్రి, వెలుగుమట్ల, పులిగుండాల అర్బన్ పార్క్ లను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువత, పిల్లలను ఆకర్షించేలా అర్బన్ పార్క్ లో జంతువులను ఏర్పాటు చేయాలని అన్నారు. నైట్ సఫారీ ఏర్పాటు అవకాశాలు పరిశీలించాలని అన్నారు.అటవీ ప్రాంతంలో జరిగే నిర్మాణాలలో తప్పని సరిగా డ్యూరబుల్ పరికరాలు వినియోగించాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ భూముల బండ్ లపై ఉపాధి హామీ క్రింద గచ్చకాయ ప్లాంటేషన్ చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రతి జిల్లా నుంచి వెట్ ల్యాండ్ లను గుర్తించి వాటి సంరక్షణకు నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడత చింతకాని మండలంలో తుమ్మలమ్మ చెరువు వద్ద వెట్ ల్యాండ్ గుర్తించామని, దీని సంరక్షణకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.రెండవ విడతలో జిల్లాలో కనీసం 100 వెట్ ల్యాండ్ గుర్తించి నోటిఫికేషన్ జారీ చేయాలని, వెట్ ల్యాండ్ వద్ద ఎక్కడైనా పర్యాటకంగా అభివృద్ధి చేయాలంటే 90 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ వస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా వెట్ లాండ్స్ లను ప్రభుత్వ శాఖలకు, అసైన్మెంట్ కు కేటాయించిన వివరాలను గ్రామాల వారీగా అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, వ్యవసాయ, హార్టికల్చర్, అగ్నిమాపక, విద్యుత్, మైన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, సింగరేణి అధికారులు, తహసిల్దార్ లు, ఎఫ్ఆర్ఓలు, అధికారులు, పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి వసుంధర యాదవ్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
కల్లూరు ఏ సి పి వసుంధర యాదవ్ సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రుద్రాక్షపల్లి, గంగారం, బేతుపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను సందర్శించి నారు. అనంతరం నామినేషన్ కేంద్రాలలో విధుల్లో ఉన్నప్పుడు పాటించాల్సిన నియమాల గురించి విధుల్లో ఉన్న సిబ్బందికి సూచించారు . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి సి ఐ తుమ్మలపల్లి శ్రీహరి , సెక్టార్ ఎస్ ఐ వీర ప్రసాద్ పాల్గొన్నారు.

# బెదిరించారా....ప్రలోభాలకు గురి చేశారా...!

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పంచాయతీ ఎన్నికల లో ఏకగ్రీవమైన పంచాయతీ సర్పంచ్లు,వార్డు సభ్యుల పై ఎన్నికల సంఘం ఆరా తీసింది.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేలకొండపల్లి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం క్షేత్ర స్థాయి లో విచారణ చేశారు.వివరాలు సేకరించారు.మండలం లోని ఆచార్లగూడెం లో సర్పంచ్,8 వార్డులు ఏకగ్రీవం కావటం పై స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఓటర్లతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఏకగ్రీవం కావటానికి ఎవరైనా ఓటర్ల ను బెదిరించారా...లేక ప్రలోభాలకు గురి చేశారా... భయభ్రాంతులకు పాల్పడ్డారా... తదితర విషయాలను ఓటర్లు ను అడిగి వివరాలు సేకరించారు.అదేవిధంగా బోధనబండ, కొరట్లగూడెం, కొంగర,అజయ్ తండా,కట్టు కాసారం, అనాసాగరం,సదాశివపురం గ్రామాలలో మొత్తం 27 పంచాయతీ వార్డు సభ్యులు ఏకగ్రం కావడంతో ఆయా గ్రామాల్లో విచారణ చేపట్టారు.ఓటర్ల వివరాలు అభిప్రాయాలను పంచినామా చేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,అల్లం రవికుమార్, ఆయా పంచాయితీ కార్యదర్శులు,జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
నామీనేషన్ కేంద్రాల్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. డిసెంబర్ 17 జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామీనేషన్ కేంద్రల్ని గురువారం కల్లూరు రెవిన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పెనుబల్లి తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కలిసి చింతగుడెం కేంద్రాన్ని పరిశీలించారు.

నామినేషన్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలు పట్ల పలు సూచనలు చేసారు. శాంతి భద్రతలు వంటి విషయంలో పోలీసులకు తగు సూచనలు, ఆదేశాలు చేసారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సజావుగా సాగాలి ..

మొదటిపేజీ తరువాయి

బైండోవర్ చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, అన్నారు. మద్యం విక్రయాలు జరిపే బెల్ట్ షాపులను కట్టడి చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా – ఆర్డర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మహేష్, ఇన్స్పెక్టర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ప్రతిష్టాపనకు సిద్ధంగా తెలంగాణ తల్లి విగ్రహం...

## –జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక చిహ్నమైన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కలెక్టరేట్ నందు ప్రారంబోత్సవానికి సిద్ధం చేస్తున్నామని అన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పనులు ముమ్మరంగా నడుస్తుండగా చివరి దశకు చేరాయని తెలిపారు. ప్రభుత్వ ఆదేశం ప్రకారం 33 జిల్లాల్లోని కలెక్టరేట్ల ఆవరణలోనూ విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారని, రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉండే తెలంగాణ తల్లి తరహాలో విగ్రహం 12 అడుగులు, పీఠం 2 అడుగులు, దిమ్మె 4 అడుగులతో కలిపి మొత్తంగా 20 అడుగుల ఎత్తు కలెక్టరేట్ విగ్రహం ఉండనుందని అన్నారు.సబ్బండ వర్గాల ఆకాంక్షలకు స్ఫూర్తిగా సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతుగా, స్త్రీ మూర్తిగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించారని వివరించారు.ఖమ్మం కలెక్టరేట్ లో ప్రతిష్టించబోయే తెలంగాణ తల్లి విగ్రహం వివిధ పనులపై వచ్చే ప్రజలను మరింతగా ఆకట్టుకుంటుందని, పనుల నాణ్యతలో ఏలాంటి లోటుపాట్లు లేకుండా విగ్రహ ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత ఇంజనీర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఎన్నికలసంఘం నియమ నిబంధనలు పాటించాలి

## -అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## -ఎ సి పి సాంబరాజు



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎన్నికల ప్రవర్తననియమావళి అనుగుణంగా వ్యవహరించాలని చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల స్పెషల్ ఇంచార్జి ఎ సి పి సాంబరాజు,చింతకాని ఎస్.ఐ వీరేందర్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్పంచ్ అభ్యర్థులకు,వార్డు మెంబెర్ గా పోటిచేస్తున్న అభ్యర్థులకు రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన కల్పించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అభ్యర్థులు నడుచుకోవాలని,ర్యాలీలు నిర్వహించాలన్న,ప్రచారానికి మైక్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఓటర్లను బెదిరించినా మద్యం, డబ్బులు,కులాలు,మతాల పేరుతో ప్రలోభాలకు గురిచేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,నిబంధనలను అతిక్రమిస్తే చట్టప్రకారం కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

# పాలడుగులో ఆవాసాల మీదుగా ప్రమాదకరంగా 33 కెవి విద్యుత్ లైన్

## -కరెంటంటేనే అత్యంత ప్రమాదకరం

## -విద్యుత్ లైన్ నిలిపివేయాలంటూ గ్రామస్తులు నిరసన



**వైరారూరల్(సూర్య న్యూస్) :-**
తమ ఇళ్ల మీదుగా వెళుతున్న 33 కెవి విద్యుత్ లైన్ నిలిపివేయాలంటూ గురువారం మండల పరిధిలోని పాలడుగు గ్రామస్తులు మధిర వైరా రోడ్డుపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తమ గ్రామం మధ్యలో నుండి వెళుతున్న విద్యుత్తు లైన్ వెంటనే నిలిపివేయాలంటూ నినాదాలు చేశారు. వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ జిల్లా మంత్రులు ఒక్కసారి తమ గ్రామ వైపు చూసి తమకు న్యాయం చేయాలంటూ ప్రమాదకరమైన 33 కెవి విద్యుత్ లైన్ తమ గ్రామం మధ్యలో వెళుతుంది ఇది పంట పొలాలకు, నివాసం చేస్తున్న వారికి చిన్న పిల్లలకు రాబోయే రోజుల్లో ప్రమాదకరంగా ఉంటుందని, ఊరు మధ్యలో నుంచి తొలగించి ఊరు బయట నుంచి ఏర్పాటు చేయాలని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరారు.
ఈ సందర్భంగా గ్రామ పెద్దలు వనమా హరిబాబు, అబ్దుల్ రహీం,గద్దల నరసింహారావు,రాయల కిరణ్, కోసూరు వెంకటరమణ, గుండెపోగు జాన్, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య గ్లోబల్ విస్టా ఉడాన్ ప్లాటోపియా క్రీడోత్సవాలు




**సూర్య ప్రతినిధి, ఖమ్మం**
క్రీడలతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడతాయని. విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అన్నారు స్థానిక పుట్టకోట రోడ్ నందు గల శ్రీచైతన్య గ్లోబల్ విస్టా స్కూల్ క్యాంపస్ లో ఘనంగా వుడాన్ ప్లాటోపియా 2025-26 క్రీడోత్సవాలు ప్రారంభ మయ్యాయి. మూడురోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఉపకరిస్తాయని, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడతాయి అని ఆమె పేర్కొ న్నారు. విద్యార్థులుతో పాటు వారి తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొనడం గమనార్హం. క్రీడలలో లాన్ టెన్నిస్, బాస్కెట్ బాల్, వాలీ బాల్, స్విమ్మింగ్ వంటి క్రీడలు లో విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో యోగా లో సూర్యనమస్కారం, ఏరోబిక్స్, ఎక్సర్సైజ్ డ్రిల్, ఎంత గానో ఆకట్టుకున్నాయి. విద్యాసంస్థల డీ. జి. యం చేతన్ మాథూర్ మాట్లాడుతూ చదువులకు పరిమితమయ్యే నేటి విద్యా విధానంలో ఈ రకమైన పోటీలు విద్యార్థులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సంక్షేమం: రాంరెడ్డి గోపాల్ రెడ్డి

## -కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకుడు సదన్ లాల్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ద్వారా నే సాధ్యం అవుతుందని రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని భాసిత్ నగర్ లో ఆ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బానోత్ సదన్ లాల్ కు ఆయన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను చూసి పలువురు ఆకర్షితులు అవుతు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని వెల్లడించారు.అందరు కలిసి కట్టుగా పనిచేసి సర్పంచ్ ఎన్నికల్లో మంచి మెజారిటీ తో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జాజరి రాము, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దినేని రమేష్ బాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్ల వేణు,బానోత్ ఉపేందర్,కీసర నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించారు

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్డు 28 వ వార్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న ఫాస్ట్ ఫుడ్ మరియు బిర్యానీ సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్ హరి, వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి, %ష్ట్ర%. ప్రసాద్ రెడ్డి, జరీనా, భద్ర చారీ, పెద్ద తండా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బానోత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
స్థానికుల ఎన్నికల దృష్ట్యా గెలుపే లక్ష్యంగా పార్టీలు పావులు కదుపుతున్నాయి. పెనుబల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. గురువారం విఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వంగా చంద్రశేఖర్,వంగా ఉదయ్ కుమార్, గంధం దుర్గయ్య, 10 కుటుంబాలు కారు పార్టీకీ రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామానికి చెందిన వంగా కాంతారావు ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కీసర మధుసూదన్ రెడ్డి



**కల్లూరు డిసెంబర్ 4( సూర్య న్యూస్)**
మండల పరిధి పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కీసర మధుసూదన్ రెడ్డి గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ,కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ఇస్తున్న సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పేరువంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దకోరుకొండి బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అభ్యర్థిగా మచ్చా పద్మావతి



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 4 :** మండల పరిధి పెద్దకోరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాలమేరకు కల్లూరు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ చొరవతో సీ పి యం పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అభ్యర్థి మచ్చా పద్మావతి గురువారం నాడు ఉదయం 11 గంటలకు పెద్దకోరుకొండి రైతు వేదికలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పెద్దకొరుకొండి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు తప్పకుండా నన్ను ఆశీర్వదించి అధ్యక్ష పదవికి అవకాశం కల్పిస్తారని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు అందులో భాగంగా ప్రతీ ఒక్కరూ కూడా సినికునిలా విజయం వైపు పయనించే విధంగా అందరం నా విజయానికి కృషి చేయాలని ఆమె తెలిపారు అనంతరం మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ కు శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో, మచ్చా హనుమతరావు, మచ్చారామారావు, తాళ్లూరు శ్రీనివాస్, జేష్ట వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కురివెళ్లను అభినందించిన మాక్బుల్





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

నూతనంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన కురివెళ్ల ప్రవీణ్,జె. వై. నరేష్ లను డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ షేక్ మాక్బుల్ అభినందించారు. స్థానిక వర్తక సంఘ భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కు జరిగిన ఎన్నికల్లో వర్తక సంఘం అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, కార్యదర్శిగా జె. వై. నరేష్ లు ఎన్నికైనందున వారిని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ మాక్బుల్ ఘనంగా పూల బొకే, శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా మాక్బుల్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధ్యక్ష, కార్యదర్శులు వ్యాపార వర్గానికి, మార్కెట్ లో పని చేసే దడవాయిలు, కూలీల వర్గాలకు అన్ని విధాలుగా వారి వారి విధుల్లో న్యాయం జరిగే విధంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త షేక్ ఇస్మాయిల్ సాహెబ్, జి. ఎన్. రావు,ఎస్. కె.లాల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం గ్రామ సర్పంచిగా తుళ్లూరు నిర్మల కుమారి ప్రమాణస్వీకారం





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని జమలాపురం గ్రామ సర్పంచిగా ఇనామస్ గా ఎన్నికైన ఖమ్మం కెవిఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి, తుళ్లూరి నిర్మల కుమారి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. అదేవిధంగా గ్రామంలోని 10 వార్డులు కూడా నిర్మల కుమారి బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వారికి ఎన్నికల అధికారి మండల స్పెషల్ అధికారి విజయచంద్ర, ఆర్ వో గంటా కృష్ణ, కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో నియమాక పత్రాలను అందించారు.వారు కూడా వార్డు సభ్యులుగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఏడవ వార్డు నుండి ఏకగ్రీవమైన చట్టు.పార్వతిని ఉప సర్పంచ్ గా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల కుమారి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామ ప్రజలకు రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో తనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. సర్పంచుఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

స్థానికుల ఎన్నికల దృష్ట్యా గెలుపే లక్ష్యంగా పార్టీలు పావులు కదుపుతున్నాయి. పెనుబల్లి మండలంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ఊపందుకున్నాయి. గురువారం విఎం బంజర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వంగా చంద్ర శేఖర్,వంగా ఉదయ్ కుమార్, గంధం దుర్గయ్య, 10 కుటుంబాలు కారు పార్టీకీ రాజీనామా చేసి రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామానికి చెందిన వంగా కాంతారావు ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాయం రమేష్

## -నామినేషన్ దాఖలు గాయం రమేష్





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాయం రమేష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ పోటీకి గాయం రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గాయం రమేష్ ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డాక్టర్ మట్టా దయానంద్ మండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా వంట్ల రమేష్

## -నామినేషన్ దాఖలు వంట్ల రమేష్



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

వేంసూరు మండలం భీమవరం కాంగ్రెస్ పార్టీ రెబల్ సర్పంచ్ అభ్యర్థి వంట్ల రమేష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

ఈ కార్యక్రమంలో భారీగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజల మద్దతుతో సర్పంచ్ పోటీకి వంట్ల రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి వంట్ల రమేష్ ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు.

# పెద్దకోరుకొండి గ్రామ పంచాయతీ మహిళా అభ్యర్థిగా మాదిరాజు శైలజ



**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 4 :** మండల పరిధి పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన మాదిరాజు శైలజ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను గురువారం ఉదయం 11 గంటలకు పెద్దకోరుకొండి రైతు వేదికలో అధికారులకు అందజేశారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నా భర్త సహాయ సహకారాలతో ఈ గ్రామానికి సేవ చేయటానికి పెద్ద కోరుకొండి గ్రామ ప్రజలు తప్పకుండా నాకు అవకాశాన్ని కల్పిస్తారని ఆశతో కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యర్థిగా నేను బరిలో ఉన్నానని ఆమె తెలిపారు అందులో భాగంగా మర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చినాల సురేష్ బండి వీరబాబు కూడా గురువారం నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచి రేసులో నారీమణులు

## -జోరు అందుకున్న ప్రచారం







**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ సర్పంచ్ ల సతీమణులు సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలో నిలిచారు. ఈనెల 11వ తేదీన నిర్వహించే ఎన్నికల్లో మండలంలోని 73 మంది సర్పంచి అభ్యర్థులుగా పోటీకి నిలిచారు. మండలంలోని తనికెళ్ల ఆర్ఓ (ఎన్నికల అధికారి) పరిధిలోని తనికెళ్ళ, బోడియా తండ గ్రామాలకు చెందిన అభ్యర్థులు బరిలో నిలిచారు. సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ఒకరు, కాంగ్రెస్ పార్టీకి చెందిన మరొకరు బరిలో వుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన చింతనిప్పు. జ్యోతి, ఉమ్మడి అభ్యర్థిగా గడల కళావతి ల ప్రచారం గ్రామ ంలో ఊబందుకుంది .బల మైన సామాజిక వర్గానికి చెందిన కళావతి కుటుంబం ఎన్నో ఏళ్లుగా సిపిఐ పార్టీ నుండి పనిచేస్తూ వారి మామ సర్పంచ్ గా పనిచేసిన అనుభవంతో కోడలకు కలిసి వచ్చే అవకాశాలు లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన చింతనిప్పు. జ్యోతి భర్త గత పది సంవత్సరాలు క్రితం గ్రామ సర్పంచ్ గా ఉన్నా సమయంలో గ్రామంలో ఉన్న అనేక మౌలిక సౌకర్యాలు కల్పించారనే భావంతో తన గెలుపుకు దోహద పడతాదని ఎవరికి వారే దీమా వ్యక్తం చేస్తున్నారు. బోడియ తండా గ్రామం లో పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ చెందినవారు కావడంతో ఎవరికి ఓటు వేయాలలో తెలియని అయోమయంలో ఉన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచ్ గా పనిచేసిన అనుభవం ఉన్న వాంకుడోత్ బాలాజీ నాయక్ ఇటీవల కాలంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొని కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండగా, వడిత్య భద్రకాళి కూడ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆమె తొలిసారిగా బరిలో నిలిచారు. తుమ్మలపల్లి ఆర్వో పరిధిలోని అన్నవరం, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు ఒకరు అధికార పార్టీ కి చెందినవారైతే మరొకరు ప్రతిపక్షం పార్టీకి చెందిన వారు బరిలో నిలిచారు. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దేరంగుల బ్రహ్మం సతీమణి వెంకటరమణ గెలుపుకు కలిసి వచ్చే అవకాశం లేకపోలేదు. కమతం నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. అన్నవరం గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన చల్లా రాంబాబు బరిలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ తరఫున ఉన్న భూక్య నాగరాజు బరిలో ఉన్నారు.

మాజీ సర్పంచుల అనుభవం అభ్యర్థులకు ఏ విధంగా దోహదపడుతుందో ఈనెల 11 వ తారీకు వరకు వేచి చూడాల్సిందే. కొత్త ఊపు కొందరైతే అనుభవంతో ఉన్నవారు మరికొందరు గెలుపు కొరకు ఇప్పటికే గ్రామాలలో ప్రచార రథాలతో మారుమోగి పోతుంది. ప్రభుత్వ నిబంధనలు కనుగొనంగా వారిచ్చే గైడ్లెన్స్ ప్రకారం వ్యవహరించకపోతే ఇబ్బందులు తప్పు అని అధికారులు హెచ్చరించడంతో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అభ్యర్థులుగా పోటీ చేసే వారికి ఎటువంటి నేరచరిత్ర లేని వారు మాత్రమే పోటీలో ఉండాలన్న నిబంధనలకు లోబడి బరిలో నిలిచే అవకాశం కలిగింది. పోటీ చేస్తున్న అభ్యర్థుల తమ గుర్తులు పై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్ల మహ శ్రేణులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## జీపిఓ మండల అధ్యక్షులుగా కాకా



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

గ్రామ పంచాయతీ అధికారుల మండల అధ్యక్షులుగా కాకా వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రెవిన్యూ అతిథి గృహంలో జిపిఓలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కాకా వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఊకే వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా రాధా రుక్మిణి, ఉపాధ్యక్షులుగా రామదాసు, కోశాధికారిగా మస్తాన్, మహిళా అధ్యక్షురాలుగా కొక్కెరపాటి సుహాసిని, ప్రచార కార్యదర్శి సూర్యప్రకాష్, సహాయ కార్యదర్శిగా జింజినూరి సత్యనారా యణ, షేక్ మౌలాలి, కార్యవర్గ సభ్యులుగా మోదుగు ఆంజనేయులు, కోలా వెంకటేశ్వరరావు, కొండా వెంకట రామారావు, అనూష, ఎండి రహీం తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పేరువంచ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మోహన్ రెడ్డి



**కల్లూరు డిసెంబర్ 4 (సూర్య న్యూస్)**

మండల పరిధి పేరువంచ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మండల కాంగ్రెస్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయుడు కీసర మోహన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి పార్టీ తరపున నేను చేసిన అభివృద్ధి ప్రజల్లో నాపై ఉన్న నమ్మకంతో ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోపాలరావు పాల్గొన్నారు.

## జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా

### -మంత్రి శ్రీనివాసరెడ్డి సహకారంతో అభివృద్ధికి బాటలు

### -మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ ని జిల్లాలోనే మోడల్ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి పసుపులేటి శ్రీలత పేర్కోన్నారు. పంచాయతీలో గురు వారం ఇంటింటా విస్రుతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో పంచాయతీ ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తా అన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి...ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా అవకాశం ఇస్తే... నేలకొండపల్లి ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని అన్నారు. స్థానిక ఆడబిడ్డగా నేలకొండపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. తన గెలుపు కోసం అహర్నిషాలు శ్రమిస్తున్న కాంగ్రెస్, టిడిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, మైశా శంకర్, కడియాల నరేష్, మద్దినేని మహేష్, పావులూరి వెంకటేశ్వర్లు, అక్కినేని నాగేశ్వరరావు, గుడిపాటి ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోండి

### -గ్రామాభివృద్ధిలో తన వంతుగా భాగస్వామ్యం అవుతా

### -సాఫ్ట్వేర్ ఇంజనీర్, బీపీసీటీ చైర్మన్ వాసంశెట్టి పూర్ణచంద్రావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని అమ్మగూడెం పంచాయతీ లో పోటీ చేసే అభ్యర్థులు వారి మేనిఫెస్టోను ప్రజలతో పంచుకోవాలని స్థానికుడు, సాఫ్ట్వేర్ ఇంజనీర్, బీపీసీటీ చైర్మన్ వాసంశెట్టి పూర్ణచంద్రావు సూచించారు .గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...గత 40 ఏళ్ల గా గ్రామం అనుకున్నంత అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. కనుక ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు గ్రామానికి అభివృద్ధి చేసేందుకు వచ్చే 5 ఏళ్లలో చేసే పనులను మేనిఫెస్టో ద్వారా ఓటర్ల కు తెలియజేయాలని సూచించారు. గ్రామంలో ఆలయం నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలి. అయ్యప్ప స్వామి సన్నిదానం నిర్మాణం పూర్తి కావటానికి అవసరమైన సహకారం అందించాలన్నారు. వీరన్న స్వామి ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని కోరారు. ఫ్యాక్టరీ వద్ద అయ్యప్ప ఆలయం నిర్మాణం చేపట్టాలి. ఫ్యాక్టరీ నుంచి వస్తున్న కాలుష్యం తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. ఫ్యాక్టరీ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. నిజమైన అభివృద్ధి కావాలంటే స్పష్టమైన విజన్ బలమైన ప్రణాళికలు ప్రజా సమస్యలపై నిజమైన స్పందన అవసరమన్నారు. ఇరువురు అభ్యర్థులు మేనిఫెస్టోను ఓటర్లకు వివరించి...గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామ అభివృద్ధితో తాను శక్తి వంచన లేకుండా తన వంతుగా సహాయం చేస్తానని అన్నారు.

# సర్పంచ్ ల బరిలో 476 మంది

**మొదటిపేజీ తరువాయి**

నిలిచారు.మొదటగా, ఏడు మండలాల పరిధిలో 914 మంది అభ్యర్థులు సక్రమంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఉపసంహరణ గడువు ముగిసేసరికి వీరిలో 438 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

**మండలాల వారీగా వివరాలివే**

మండలాల వారీగా చూస్తే, కొణిజర్ల మండలంలో 27 గ్రామ పంచాయతీలకు నోటిఫై చేయగా,దాఖలైన 159 నామినేషన్లలో 86 మంది ఉపసంహరించుకోవడంతో, 73 మంది బరిలో నిలిచారు. రఘునాథపాలెం మండలంలో అత్యధికంగా 37 గ్రామ పంచాయతీ లకు ఎన్నికలు జరగనుండగా, 219 మంది నామినేషన్లు వేయగా 113 మంది ఉపసంహరణతో, 106 మంది పోటీలో ఉన్నారు. వైరా మండలంలో 22 జీపీలకు గాను 99 నామినేషన్లలో 49 ఉపసంహరణ తర్వాత 50 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు.

?బోనకల్ మండలంలో 22 జీపీలకు 83 నామినేషన్లలో 37 ఉపసంహరణ తర్వాత 46 మంది పోటీలో ఉన్నారు. చింతకాని మండలంలో 26 జీపీలకు 120 నామినేషన్లలో 56 ఉపసంహరణ తర్వాత 64 మంది అభ్యర్థులు మిగిలారు. మధిర మండలంలో 27 జీపీలకు 118 నామినేషన్లలో 51 ఉపసంహరణ తర్వాత 67 మంది బరిలో ఉన్నారు. చివరగా, ఎర్రుపాలెం మండలంలో 31 జీపీలకు 116 నామినేషన్లలో 46 ఉపసంహరణతో, 70 మంది సర్పంచ్ పదవి కోసం పోటీ పడుతున్నారు.

**వార్డుల బరి లో నిలిచిన అభ్యర్థులు వీరే**

ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాల్లోని 1740 వార్డులకుగాను మొత్తం 3831 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత, మొత్తం 438 మంది అభ్యర్థులు పోటీ నుండి తప్పుకున్నారు.దీంతో, ప్రస్తుతం రంగంలో ఉన్న పోటీ అభ్యర్థుల తుది సంఖ్య 3275గా తేలింది.

**మండలాల వారీగా వివరాలివే**

కొణిజర్ల మండలానికి సంబంధించి మొత్తం 254 వార్డులకు 596 చెల్లుబాటు అయ్యే నామినేషన్లు దాఖలు కాగా, 72 మంది ఉపసంహరించుకోవడంతో, 524 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అలాగేరఘునాథపాలెంలో 308 వార్డులకు 734 నామినేషన్లలో 145 మంది తప్పుకోవడంతో, 589 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.వైరాలో 200 వార్డులకు 394 నామినేషన్లు రాగా, 46 మంది ఉపసంహరణ తర్వాత 348 మంది పోటీ చేస్తున్నారు.బోనకల్లో 210 వార్డులకు 480 నామినేషన్లలో 66 మంది ఉపసంహరించుకోగా, 414 మంది పోటీలో ఉన్నారు.చింతకానిలో అత్యధికంగా 110 మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు. ఇక్కడ 248 వార్డులకు 576 నామినేషన్లు దాఖలు కాగా, ప్రస్తుతం 466 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.మధిరలో 236 వార్డులకు 521 నామినేషన్లు రాగా, 53 మంది ఉపసంహరణ తర్వాత 468 మంది పోటీలో నిలిచారు.ఎర్రుపాలెంలో 284 వార్డులకు 530 నామినేషన్లలో 64 మంది ఉపసంహరించుకోగా, 466 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

ఈ ఎన్నికలు మండలాల్లోని స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాలి.

## వంద రూపాయల స్టాంపు పై మేనిఫెస్టో

**-పేరువంచ గ్రామ పంచాయితీ ప్రజలకు హామీపత్రం**

**-సర్పంచ్ అభ్యర్థి అభ్యర్థి కొండపల్లి వాసు**

**-నేడు నామినేషన్ వేయనున్న కొండపల్లి**



**కల్లూరు డిసెంబర్ 4 (సూర్య న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే, ఆ గ్రామాలకు వారు చేసే సేవలు, అభివృద్ధి పనులు, ఆర్థిక సహాయాలు ఏ విధంగా ఇవ్వాలో ఒక్కొక్క అభ్యర్థి ఒక్కొక్క రకంగా గ్రామ ప్రజలకు హామీలు ఇస్తున్నారు. మండల పరిధి పేరువంచ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి (వాసు) శ్రీనివాసరావు తనను గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపిస్తే తన గ్రామానికి చేస్తున్న హామీలను వందరూపాయల స్టాంప్ పేపర్ పై హామీ పత్రం స్టాంప్ పేపర్ పై రాచి పంచాయతీ ఎన్నికల్లో బరిలో దిగుతున్నారు.

**తనను గెలిపిస్తే గ్రామానికి చేస్తానన్న హామీలు...**

పేరువంచ గ్రామంలో పంటలను, గ్రామ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్యను ఎన్ని లక్షలు ఖర్చు అయిన వాటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తానని అన్నారు. గ్రామములో ప్రతి పేదింటి ఆడబిడ్డ పెండ్లికి తన వంతు రూ.25,116/- లు ఆర్థిక సహాయం, గ్రామములో ప్రతి పేదింటి నూతన గృహప్రవేశానికి రూ.10,116/- లు ఆర్థిక సహాయం, గ్రామంలో ప్రతి పేదింటి ఆడబిడ్డ ప్రసవానికి రూ.10,116/- లు , వరి, ప్రత్తి, మిర్చి, వ్యవసాయ రోజు పనులకు వెళ్ళే ప్రతి మహిళా కూలీలకు,పురుషులకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సౌకర్యం. అత్యవసర వైద్య చికిత్స కొరకు అవసరమైన వారికి రూ.5 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం. గ్రామంలో గల చెరువు ఆయకట్టు రైతులకు అవసరమైన కాలువల పూడికతీత, మరమ్మత్తులు చేపిస్తానని, నాగార్జున సాగర్ జీలాలను మన గ్రామ చెరువులకు మళ్లించేందుకు కాలువల మరమ్మత్తుల నిమిత్తం ప్రతి సంవత్సరం తన వంతు ఆర్థిక సహాయం. గ్రామములో వినాయక చవితి, దసర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మరియు అమ్మవారి విగ్రహాలను ఉచితంగా కమిటీ సభ్యులకు అందిస్తానని లిఖిత పూర్వకంగా హామీ ఇచ్చారు. అంతే కాకుండా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి చర్చికి నా వంతు ఆర్థిక సహాయం. గ్రామములో గల ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబానికి రంజాన్ తోఫా. ప్రతి నెలా గ్రామంలో ఒక రోజు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేస్తానని హామీఇచ్చారు. ఈ హామీలపై గ్రామ ప్రజలు ఏ విధంగా స్పందిస్తారో వేసి చూడాల్సిందే.

## విజయం మాదే

**-సి పి యం పార్టీ బలపరచిన బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అభ్యర్థి కట్టా ధనమ్మ**




**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ 4 :**

మండల పరిధి పోచవరం గ్రామ పంచాయతీ సిపిఎం పార్టీ బలపరిచిన బి.ఆర్.ఎస్ పార్టీ మహిళా అభ్యర్థిగా కట్టా ధనమ్మ ఆమె భర్త కల్లూరు మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ సహాయ సహకారాలతో గురువారం తన నివాస గృహమైనటువంటి పోచవరం గ్రామం నుండి స్వర్గీయ మాజీ మధిర శాసన సభ్యులు కట్టా వెంకట నరసయ్య చిత్రపటని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అక్కడ నుండి ఊహించని విధంగా జన సందోహం నడుమ ప్రభుత్వ పాఠశాలలో తన నామినేషన్ పత్రాలను అధికారుల సమక్షంలో ఉదయం 11 గంటలకు ఆమె డాఖలు చేశారు అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ నా భర్త సహాయ సహకారాలతో రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నానని ఆమె తన ఆనందాన్ని వ్యక్తం చేశారు అదే విధంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచుతానని ఆమె తెలిపారు అందులో భాగంగా పోచవరం గ్రామ ప్రజలు తప్పకుండా నన్ను ఆశీర్వదించి అధ్యక్ష పదవిలో ఉండటానికి వారు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆ నమ్మకము ఆ ఆత్మ విశ్వాసము నాకు నా భర్తకు ఉన్నాయని ఆమె తన ఆనందాన్ని చాటుకున్నారు అందులో భాగంగా తాళ్లూరు వెంకటాపురం గ్రామ పంచాయతీ సిపిఎం పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాయుడు వెంకటకృష్ణ, పెద్దకోరుకొండి బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అభ్యర్థిగా మచ్చా పద్మావతి, గురువారం పెద్ద కోరుకొండి గ్రామం రైతు వేదికలో నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ కుమార్ నర్వనేని పెద్ద నర్వనేని చిన్న అంజయ్య అంజయ్య చింతలపూడి బారిస్టర్ సిపిఎం పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బండి వీరబాబు

**కల్లూరు, డిసెంబర్ 04 (సూర్య న్యూస్) :**



మండల పరిధిలో మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆశీస్సులతో గురువారం బండి వీరబాబు నామినేషన్ దాఖలు చేశారు. మర్లపాడు గ్రామం నుండి అభిమానులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొని నామినేషన్ కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆశీస్సులతో ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు చేస్తున్న అభివృద్ధి తో పాటు గతంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయని దీమావ్యక్తం చేశారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారం లో దూసుకుపోతున్న... బోడియ తండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

**-బోడ వీరు నాయక్...**

**- గ్రామపంచాయతీ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి...**

**-మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా...**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని బోడియా తండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బోడ వీరు నాయక్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరినీ కలిసి తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ కి నిధులు తీసుకొచ్చి తండాని అభివృద్ధి చేస్తానని ఓటర్లకు వివరించారు.ఉన్నత విద్యను అభ్యసించి రాజకీయాల్లో కి వచ్చాను.. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతోనే గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని ఆయన ఓటర్లను కోరారు.

## తీవ్రంగా గాయపడిన రెడ్డిమల్ల నాగేశ్వరావు మృతి చెందాడు

**- ఇరువురికి తీవ్ర గాయాలు,**

**- ఒకరి పరిస్థితి విషమం.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



రోడ్డు దాటుతున్న పాదచారులపై కారు దూసుకెళ్లడంతో అయ్యప్ప మాల స్వామికి, ఒక యువతికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని లంక సాగర్ క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని కారు ఢీ కొట్టడంతో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బాధితులు సూరయ్య బంజర్ గ్రామానికి చెందిన రెడ్డిమల్ల నాగేశ్వరరావు, స్ఫూర్తి గా గుర్తించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం సూరయ్య బంజర్ గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అయ్యప్ప దీక్షలో ఉన్నారు. ఇరుముడి కార్యక్రమానికి అని ఊరు ముదికొండ నుండి సూరయ్య బంజర్ గ్రామానికి వెళ్లేందుకు లంకాసాగర్ క్రాస్ రోడ్డు వద్ద బస్సు దిగింది. తనకు కాబోయే కోడలు స్ఫూర్తిని ఇంటికి తీసుకెళ్లేందుకు బాధితుడు నాగేశ్వరరావు కారులో లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్దకు చేరుకున్నాడు. కారుని లంక సాగర్ వెళ్లే రోడ్డులో పార్క్ చేసి బస్సు దిగిన స్ఫూర్తి ని కలిసి తీసుకొని తన కారు వద్దకు నడుచుకుంటూ రోడ్డు దాటుతున్నాడు. రోడ్డు దాటే క్రమంలో సత్తుపల్లి వైపు నుండి వేగంగా దూసుకొచ్చిన గుర్తు తెలియని కారు ఢీ కొట్టి ఆగకుండా వెళ్ళిపోయింది. ఈ ఘటనతో రెడ్డి మల్ల నాగేశ్వరరావు, స్ఫూర్తి లకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది నిమిషాల్లో ప్రమాద స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. తీవ్రంగా గాయపడిన బాధితుడు రెడ్డిమల్ల నాగేశ్వరావు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద స్థలాన్ని పరిశీలించి ఆదానికి కారణమైన కారు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

**గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు**

- రూ 3 లక్షల 82 వేల విలువ గల నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం అందజేత
- యేసు చూపిన ప్రేమ ప్రపంచానికి ఆదర్శం : మోజెస్ ములక

9లో

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 05 డిసెంబర్ 2025


# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం


- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**

పంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. గురువారం పంచాయతీ ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎన్నికల సాధారణ పరిశీలకూలు సర్వేశ్వర్ రెడ్డి, వెయ పరిశీలకులు లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జడ్ పి సిఈ ఓ నాగలక్ష్మి తో కలిసి పాల్గొన్నారు. పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక,



పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించి వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన చోట ఉప సర్పంచ్ ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని, ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు సంబంధించి ఫలితాలు నిబంధనల ప్రకారం ప్రకటించాలన్నారు.అనంతరం అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పని సరిగా అర్హులకు పోస్టల్ బ్యాలెట్ అందించాలని, ప్రతి గ్రామం, మండలాల వారీగా వివరాలు సేకరించి సంబంధిత రిటర్నింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ జారీ చేసేలా చూడాలన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 8 న, రెండవ విడత వారికి 12 న, మూడవ



విడత వారికి 15 న ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేలా ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ , సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్ నియామకం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి డి పి ఓ సుధీర్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**సాధారణ పరిశీలకులు సర్వేశ్వర రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఖచ్చితంగా అమలు చేయాలని సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లు,పోలీస్ శాఖ అధికారులు, ఎన్నికల సంబంధిత విభాగాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు కఠిన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న పరిస్థితులను అధికారులు ఎలా పర్యవేక్షిస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎఫ్ఎస్‌టిఎస్, ఎస్ఎస్‌టి, విఎస్‌టి, వి వి టి బృందాలు నిరంతర పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలతో సంబంధం ఉన్న చట్టవిరుద్ధ చర్యలను తక్షణమే అరికట్టాలని ఆదేశించారు.



## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.
- నామినేషన్ కేంద్రాలను పరిశీలన

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని అనిశెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు.హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు




తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా లేదా అని తనిఖీ చేశారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మిగతా 8లో

## సమితి సింగారంలో గెలుపు మాదే



12లో

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా సవలం రమణి నామినేషన్

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**



మండలపరిధిలోని రేగళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ దాఖలు కార్యక్రమం గ్రామంలో ప్రారంభమైంది. ఈ క్రమంలో స్వతంత్ర అభ్యర్థిగా సవలం రమణి అధికారికంగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ సమయంలో ఆమెతో పాటు కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, ప్రతినిధులు, అనేక మంది గ్రామస్తులు పాల్గొన్నారు. నామినేషన్ అనంతరం సర్పంచ్ అభ్యర్థి సవలం రమణి మాట్లాడుతూ రేగళ్ల గ్రామ అభివృద్ధి తన ఏకైక లక్ష్యమని, గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే విధానమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. గ్రామంలో శుద్ధి నీటి సరఫరా, రహదారి మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, గ్రామ పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకం, ఆశీర్వాదాలు తన బలమన్నారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధి కోసం తాను ముందుకు వచ్చానని, ప్రజల సేవ కోసం పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.అటు ప్రాంతీయ మహిళలు, పొరుగు తండాల ప్రజలు ఆమె నామినేషన్‌కు మద్దతు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో రేగళ్ల గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బాలాజీ నగర్ జిపి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పాయం స్వాతి నామినేషన్

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు మండలం బాలాజీ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరపున పాయం స్వాతి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరయ్యారు. అదేవిధంగా బాలాజీ నగర్ ఇంచార్జ్ మడుగు సాంబ మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల రాము, మండల ప్రెసిడెంట్ పులి సైదులు, హరిహర క్షేత్రం చైర్మన్ గాందే సదానందం వాసం రాములమ్మ, బాల సత్యనారాయణ చిల్లా శ్రీనివాస్ఎల్లయ్య పాల్గొన్నారు.





## గుండ్లరేవు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బానోత్ జగన్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని గుండ్లరేవు గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి బానోత్ జగన్ నామినేషన్ దాఖలు చేసారు.గురువారం గుండ్లరేవు గ్రామం నుంచి తన మద్దతు దారులతో జగన్ ర్యాలీ నిర్వహించి జూలూరుపాడు మండల కేంద్రానికి చేరుకున్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ఆశీర్వాదం తీసుకుని ర్యాలీతో పడమటి నర్సాపురం వెళ్లారు. నామినేషన్ కేంద్రంలో అధికారులకు జగన్ నామినేషన్ పత్రాలు సమర్పించారు.గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు వారికి అన్ని విధాలుగా సహకరిస్తున్న తనకు ప్రజల ఆశీస్సులు ఉన్నాయని,వారి సహకారంతో సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందుతానని బానోత్ జగన్ ఆశాభావం వ్యక్తం చేసారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యంగా మద్యం, నగదు, బహుమతుల పంపిణీ వంటి ప్రలోభాలను అడ్డుకోవాలని స్పష్టం చేశారు. ఏ రకమైన అక్రమాలు చోటుచేసుకుంటే కఠినంగా వ్యవహరించాల్సిందిగా అన్ని విభాగాల అధికారులకు సూచించారు. ఏకగ్రీవం అయిన స్థానాలలో ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు సంబరాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశను వీడియో రికార్డింగ్ చేయాలని అధికారులకు సూచించిన పరిశీలకులు, బృందాలు గ్రామాలు, చెక్‌పోస్టులు, సున్నిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించి నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.ఎన్నికలు స్వచ్ఛంగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా జరుగేలా ఏ చిన్న లోపానికీ తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.అధికారులను తాము విధుల్లో నిర్లక్ష్యం చూపకూడదని , ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ఎన్నికల నిర్వహణలో నిబద్ధతతో పనిచేయాలని సాధారణ పరిశీలకులు సర్వేశ్వర రెడ్డి సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , జెడ్పీసీఈఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.

## హెబ్రోన్ చర్చి పాస్టర్ ఎం.భాగ్యమ్మ మృతి

**- నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం**

**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )**



మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మూడో వార్డు జిసిసి గోదాం ముందు ఉన్న హెబ్రోన్ ప్రార్థన మందిరం (చర్చిలోని) పాస్టర్ భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్నఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కోరం కనకయ్య మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా ఈ ప్రార్థన మందిరంలో వారు సేవలందించడం జరిగినదని ఆయన తెలిపారు.నివాళులర్పించిన వారిలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పట్టణ నాయకులు ఎర్రసంగి వెంకన్న, మాజీ వార్డు కౌన్సిలర్ ఎండి యాకూబ్, 2 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే సలీం, కాంగ్రెస్ పార్టీ నేతలు-చిన్నమల్ల రామకృష్ణ, తుపాకుల సైదులు, పదం మొత్తము చంటి, మేడిపల్లి దాసు, సాతెల్ల గిరి, సైదుమియా, దళితరత్నం మేకల శ్యామ్ మాదిగ, షమ్మీ,ఆలేదు చిన్ని, నరేష్, ఎండి ఆరిఫ్, తదితరులు ఉన్నారు.





## కోయగూడెం సర్పంచ్‌కు... కోరం బ్రదర్స్

**-బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి నామినేషన్లు.**

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలంలోని కోయగూడెం బరిలో... ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్న కొడుకు.. కోరం సుభాష్ చంద్రబోస్ బుధవారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ వేయగా.... గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ్ముని కొడుకు భార్య కోరం రమణ బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా కోయగూడెం సర్పంచికి గురువారం నామినేషన్ వేశారు. ఒకే కుటుంబానికి చెందినవారు నామినేషన్ వేయడంతో కోయగూడెంలో పోటీలో అభ్యర్థులు ఉంటే రసవత్తరంగా ఉండనుందని కోయిగూడెం పంచాయతీ ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో పక్క కోయగూడెం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పూనెమ్ లవ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో కోయగూడెం సర్పంచ్ పోటీ ఇల్లందు ఎమ్మెల్యే కు ప్రతిష్టాత్మకంగా మారింది.

## 27వరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫీజు గడువు పెంపు



**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్, సెకండియర్ థర్డ్ సెమిస్టర్, థర్డ్ ఇయర్ ఫిఫ్త్ సెమిస్టర్ పరీక్షల ఫీజు ఈనెల 27 తో ముగుస్తుందని కోఆర్డినేటర్ బి నాగేశ్వర రావు తెలిపారు. పరీక్షల తేదీలు ఫిబ్రవరి 7 నుంచి 28 తేదీ వరకు నిర్వహిస్తారని నాగేశ్వరరావు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ సకాలంలో ఫీజులు చెల్లించి ఆన్లైన్లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షలకు రాగలరనీ కోరారు.



## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభం కాగ మండలంలో 12 గ్రామపంచాయతీలకు గాను సర్పంచ్ పదవికి 1 నామినేషన్లు 90 వార్డు మెంబర్ కు 2 నామినేషన్ దాఖలు అయినాయని ఎంపీడీవో తేజావత్ శ్రీను, సహాయ ఎన్నికల అధికారి పూసం నీరజ తెలిపారు. మండలంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆశావహులు ప్రధాన పార్టీ నాయకులు హడావుడి మొదలు కావడంతో గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి పద్మావతి, రిజర్వులు ప్రభాకర్, కాజమీయ, పాల్గొన్నారు.



## మున్సిపల్ వర్కర్లకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహణ

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
ఇల్లందు మున్సిపల్ కార్మికులకు ఆఫీసు సిబ్బందికి ప్రత్యేకంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ క్యాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వర్కర్లను ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్, మేనేజర్ యాకూబ్ షావలి, ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# షిలోహు మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

- రూ 3 లక్షల 82 వేల విలువ గల నూతన వస్త్రాలు, ఆర్థిక సాయం అందజేత
- యేసు చూపిన ప్రేమ ప్రపంచానికి ఆదర్శం : మోజెస్ ములక



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**
హైదరాబాదుకు చెందిన షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సారపాకలోగల సీయోను ప్రేయర్ హౌస్ మందిరంలో గురువారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు భక్తి ప్రవక్తలతో నిర్వ హించారు. షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవ స్థాపకులు పాస్టర్ మోజెస్ ములక ఆధ్వ ర్యం లో ఈ వేడుకలను నిర్వహించారు. దీనిలో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, అశ్వా పురం, కరకగూడెం,పినపాక, ఆంధ్రాలోని ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు, అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్.పురం, కూనవ రం, రంప చోడవరం, మారేడుమిల్లి మండలా లు ఒరిస్సా, తమిళనాడు రా ష్ట్రాల కు చెంది న 150 మంది పాస్టర్లకు క్రిస్మస్ పండుగ సందర్భంగా రూ 3 లక్షల 82 వేల విలువ గ లిగిన నూతన వస్త్రాలు,ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కూడి కల్లో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ వ్యవస్థా పకులు పాస్టర్ మోజెస్ ములక మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమను ప్రజలందరికీ పంచాలన్నారు.యేసు పంచిన ప్రేమ ప్రపం చానికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలను ఆలపించారు. ప్రత్యేక ప్రార్థనలను చేశారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఈ ప్రార్థన సమా వేశానికి స్థానిక సంఘ కాపరి పాస్టర్ డి. పెద్దా రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో షిలోహు మిషనరీ మినిస్ట్రీస్ బృందం రజని మోజస్ అమ్మ, పాస్టర్ సైమన్, బ్రదర్ మోతు కూరి చరణ్, బ్రదర్ స్టీవ్ ఏలియట్ ములక. బ్రదర్ ఇమ్మానుయేల్ ఆయా మండలాల కో– ఆర్డినేటర్లు డి. పెద్దారావు, యాకోబు, టి.ఎ మ్. కుమార్, పాల్, జయ ప్రకాష్,జోనతాన్, స్టెఫెన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అల్లిపల్లి గ్రామపంచాయతీ ఏకగ్రీవం

- సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన జమ్ముల రమేష్

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని అల్లిపల్లి గ్రామపంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా జమ్ముల రమేష్ ను ఏకగ్రీవంగా ఇరు పార్టీలు, గ్రామ పెద్దలు కలిసి గురువారం ఎన్నుకున్నారు. అల్లిపల్లి పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు అన్ని ఏకగ్రీవాలే కావడం విశేషం. అల్లిపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ ఫామ్ రైతు సంఘ రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తమ చతురతతో అల్లిపల్లి గ్రామానికి ఎన్నికలు జరగకుండా ఏకగ్రీవానికి కృషి చేస్తున్నారు. అల్లిపల్లి గ్రామం జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నుకోబడింది. ఆలపాటి తన సొంత నిధులు, గ్రామ ప్రజల సహకారం తో పాఠశాల నిర్మాణం జరిగింది. గ్రామపంచాయతీ ఆదాయానికి రోడ్డుకి ఇరువైపులా కొబ్బరి చెట్లు మామిడి చెట్లు నాటి వాటి ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తున్నారు. గ్రామస్తులను సమన్వయం చేస్తూ ఆలపాటి గ్రామ అ భివ ృద్ధికి సహాయ సహకారం అందిస్తున్నారు. గ్రామ పంచాయితీ ఏకగ్రీవానికి గ్రామస్తులతో కలిసి కృషిచేసిన ఆలపాటిని మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభినందించారు.





## స్థానిక సంస్థ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**అశ్వారావుపేట సీఐ నాగరాజు**
**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)-**
స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలని అశ్వారావుపేట సీఐ నాగరాజు సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలో గల దమ్మపేట, పట్వారిగూడెం బాలరాజు గూడెం గ్రామ పంచాయతీలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నందు పోటీ చేయు వివిధ రకాల పార్టీల అభ్యర్థులు, ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాల గురించి వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## 6వ బెటాలియన్ లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్ లో ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలను అదనపు కమాండెంట్ బి.వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బెటాలియన్ పోలీస్ అధికారులు,సిబ్బంది రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య ప్రజాసేవ, రాజకీయ ప్రస్థానం, పరిపాలన నైపుణ్యాలను స్మరించుకుంటూ అధికారులు, సిబ్బంది అందరూ రెండు నిమిషాలు నిశ్శబ్ద ప్రార్థన నిర్వహించారు.అనంతరం అదనపు కమాండెంట్ మాట్లాడుతూ రోశయ్య విలక్షణ సేవలను గుర్తు చేసుకుంటూ ప్రజల పట్ల కర్తవ్యం పరిపాలనలో ఆయన చూపిన నిబద్ధతను స్ఫూర్తిగా తీసుకోవాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ లు డి.శ్రీనివాసరావు,హెచ్ .అబ్దుల్ రషీద్ ,ఆర్ఐ లు ,ఆర్.ఎస్. ఐ లు, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో ఈనెల 21 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్ర మైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. దీనిలో భాగంగా యాక్సిడెంట్ ,.సివిల్ , చీటింగ్, చిట్ ఫన్డ్, భూతగాదాలు కు సంబంధించి, వివాహ బంధానికి సంబంధించి, చిన్నచిన్న దొంగతనం, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల,టెలిఫోన్ బకాయిల, కొట్టుకున్న, సైబర్ క్రైమ్ ,చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్నికక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జడ్పి సీఈఓ నాగలక్ష్మి

-అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచన

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలోని పడమట నర్సాపురం,కొమ్ముగూడెం పంచాయతీల్లోని నామినేషన్ కేంద్రాలను గురువారం జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సహాయ విభాగం, నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి పురేటి అజయ్, ఎంపీటీ తులసిరామ్, ఎంపీడీఓ కార్యాలయ సూపరెండెంట్ తాళ్లూరి రవి, పంచాయతీ కార్యదర్శులు హారిక, జ్యోతి, శేషాద్రి పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం కొనిజేటి రోశయ్య వర్ధంతి..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఆర్యవైశ్య సీనియర్ నాయకులు వనమా గాంధీ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవి విఘ్నేశ్వర ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొనిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు గురువారం మండల ఆర్య వైశ్యులు ఘనంగా నిర్వహించారు. రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సీనియర్ నాయకుడు వనమా గాంధీ మాట్లాడుతూ సొంత పేరు కోసం కాకుండా రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం పనిచేసినా ఆర్థిక మంత్రి– సీఎంగా రోశయ్య చరిత్రలో నిలిచిపోతారని, రాష్ట్రాన్ని కొంతకాలమే ఆయన సీఎం గా పరిపాలించిన ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు ఆయన చేశారని, అసెంబ్లీలో రోశయ్య ఏం మాట్లాడతారని రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూసే వాళ్ళని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వనమా శ్రీనివాసరావు, గొళ్ళ పుల్లారావు, వేముల నగేష్, కొత్తగుండ్ల సీతారాములు, చేపూరి భాస్కరరావు, వక్కలగడ్డ పిచ్చయ్య, గోళ్ళ శ్రీనివాసరావు, కోదుమూరి మోహనరావు, కంచర్ల రాఘవ, దారా నాగేశ్వర రావు, కేశెట్టి ముక్తేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





# వినాయకపురం యువ నాయకుడు బేతి రాజశేఖర్ కాంగ్రెస్‌లో చేరిక

- బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన 20కుటుంబాలు

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన యువ నాయకుడు బేతి రాజశేఖర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతో వినాయకపురం స్థానిక రాజకీయాలకు కొత్త చైతన్యం వచ్చింది. ఈ కార్యక్రమంలో వినాయకపురం గ్రామానికి చెందిన మొత్తం 20 బీఆర్ఎస్ అనుబంధ కుటుంబాలు కూడా గులాబీ కండువాలకు వీడ్కోలు పలికి అధికార కాంగ్రెస్‌లో చేరాయి.చేరికల వివరాలుఅశ్వారావుపేట నియోజకవర్గంలోని వినాయకపురం గ్రామంలో కాంగ్రెస్ నేతల సమక్షంలో బేతి రాజశేఖర్ తన సన్నిహిత కుటుంబాలతో కలిసి పార్టీ కండువా కప్పించుకున్నారు. బీఆర్ఎస్ శ్రేణుల్లో చురుకూగా పనిచేసిన ఆయన స్థానిక యువతలో మంచి పాపులారిటీ కలిగి ఉన్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలుగా ముందున్న 20 కుటుంబాలు కూడా ఒక్కటిగా నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ కు సిద్ధం కావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. గడిచిన ఎన్నికల తర్వాత అశ్వారావుపేటలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆకర్షణకు ఇది నిదర్శనంగా భావిస్తున్నారు. ఈ చేరికల కార్యక్రమం జిల్లాకు చెందిన నాయకుడు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది.స్థానిక కాంగ్రెస్ నేతల సమన్వయంతో జరిగిన ఈ సమావేశంలో కొత్తగా చేరిన వారికి పార్టీ దిశ, విధానాలపై అవగాహన కల్పించారు. బీఆర్ఎస్ నుంచి భారీ స్థాయిలో జరుగుతున్న వలసలు కాంగ్రెస్ బలోపేతానికి దోహదం చేస్తున్నాయని జూపల్లి రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలియజేశాయి. గ్రామ స్థాయిలో ప్రజల అభిప్రాయాలే తమకు శక్తి అని, అభివృద్ధి–సంక్షేమాల ద్వారానే ఆ ఆశలను నెరవేర్చుతామని నాయకులు హామీ ఇచ్చారు.అశ్వారావుపేట కాంగ్రెస్‌కు బలంఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అశ్వారావుపేట సీటును కాంగ్రెస్ కైవసం చేసుకున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కొనసాగుతోంది. ఇప్పుడు వినాయకపురం నుంచి యువ నాయకులు, కుటుంబాలతో కలిసి వచ్చిన ఈ నూతన బలం గ్రామ పంచాయతీ, మండలస్థాయి సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నదనే విశ్లేషణ వినిపిస్తోంది. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు,నల్లపు నరసింహ రావు,విన్నకోట శ్రీనివాసరావు,బేతి రాజశేఖర్,అచ్చే నాగేంద్రరావు, నల్లపు వెంకటరమణ,కక్కిరాల చిరంజీవి, తగరం విజ్ఞాన్, తగరం శేఖర్, తుంగల పద్మ, శ్రీదర శీను, బేతం శ్రీను, కొమ్మోజు జయ బాబు, వేల్పుల అశోక్,వనపత్రి. నరేంద్ర, మద్దాల. చిలకరావు, జొన్నగడ్డల. మధు, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కాచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించిన అడిషనల్ డైరెక్టర్

**గుండాల,సూర్య (మేజర్ న్యూస్)**





గిరిజన సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్, జిల్లా ఎన్నికల పర్యవేక్షణ అధికారి సర్వేశ్వర్ రెడ్డి గురువారం మండల పరిధిలోని కాచనపల్లి క్రీడా పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.క్రీడల్లో మంచి ఫలితాలు తీసుకురావాలని పాఠశాల సిబ్బందిని, క్రీడా శిక్షకులను ఆదేశించారు. అంతేకాకుండా వారికి ప్రభుత్వం అందించే స్పెషల్ మెనూ, కాస్మోటిక్ దుస్తులు సక్రమంగా అందినాయ లేదా అని తెలుసుకొని సంతృప్తి వ్యక్తపరిచారు. రానున్న పదో తరగతి పరీక్షలకు అందరు నూరు శాతం సాధించాలని విద్యార్థులకు సూచించారు.అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థిని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఉద్బోధించారు. పదవ తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ కాలేజీ కావాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఏటిడిఓ ఇల్లందు భారతీ దేవి, దమ్మపేట ఏటిడిఓ చంద్రమోహన్, ఐ.టి.డి.ఏ భద్రాచలం క్రీడల అధికారి బి గోపాల్ రావు, క్రీడా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం పద్మ, డిప్యూటీ వార్డెన్ గుమ్మడి పాపయ్య, క్రీడా పాఠశాల పిడి శిరోమణి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకులు గొంది మారెప్ప, ఆర్చరీ కోచ్ నాగరాజు,అథ్లెటిక్స్ కోచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.అనంతరం గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు.



## బీసీ గురుకుల విద్యార్థుల గార్డెన్ పార్టీ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల డిగ్రీ, జూనియర్ గురుకుల కళాశాల విద్యార్థులకు గురువారం కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో గార్డెన్ పార్టీ ఏర్పాటు చేశారు.మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గార్డెన్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో గార్డెన్ విహారయాత్ర నిర్వహించామని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక మానసిక ఉల్లాసం కోసం కలిసిమెలిసి ఉండటం ప్రకృతి ఆరాధించడం వంటి విషయాలకు అవగాహన కల్పిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు ప్రత్యేక అనుభూతి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు జంగాల శ్రీనివాసరావు, సత్తుపల్లి సతీష్ బుక్ స్టోర్ యజమాని దారా జగన్మోహనావు పాల్గొని అధ్యాపకులకు విద్యార్థులకు, మండలంలోని మీడియా మిత్రులకు బాల్ పెనులను అందజేశారు.గార్డెన్ పార్టీలో విద్యార్థులు ఆటలను పాటలుగా మెలిచే విధంగా నృత్యాలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో విచ్చేసిన వారందరూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, గురుకుల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పేరు వాడే హక్కు లేదు

**మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు**



**అశ్వరావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలోని వినాయకపురంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వెళ్లిన కొందరు నాయకుల వ్యవహారంపై మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జుజ్జూరి వెంకన్న బాబు ఒక ప్రకటనలో మండిపడ్డారు. వెంకన్న బాబు మాట్లాడుతూ పార్టీ అధికారంలో ఉండగా, అధికారం అనుభవించి తర్వాత రాజీనామా చేసిన సదరు నేతలు, ప్రస్తుతం స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, వార్డు అభ్యర్థులను నిలబెట్టి, "మేమే అసలైన బిఆర్ఎస్" అంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీని వీడిన వారికి బిఆర్ఎస్ పేరు, గుర్తింపు గానీ వాడుకునే నైతిక హక్కు ఏమాత్రం లేదు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ పేరును వాడుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ ప్రచారం ఇలాగే కొనసాగితే, వారిపై పార్టీపరంగా కఠినమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు.

## జోరందుకున్న సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల పర్వం

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండలంలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ లు రెండవ రోజు జోరందుకున్నాయి.23 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీలు బలపరచిన అభ్యర్థులు గురువారం నామినేషన్ లు సమర్పించేందుకు ఆసక్తి కనబరచారు. జూలూరుపాడు మండల పరిధిలో ఆరు నామినేషన్ లు స్వీకరించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసారు. కేంద్రాల వద్దకు సర్పంచ్,వార్డు లకు అభ్యర్థులు అధిక సంఖ్యలో నామినేషన్ వేసేందుకు వచ్చారు.రెండవ రోజు ఆరు కేంద్రాల్లో 27 సర్పంచ్,103 వార్డు నామినేషన్ లను అధికారులు స్వీకరించారు. బుధ,గురు వారాల్లో మొత్తం 34 సర్పంచ్ నామినేషన్ లు,114 వార్డు నామినేషన్ లు ఆశావాహులు సమర్పించారు.శుక్రవారం నామినేషన్ లు సమర్పించేందుకు ఆఖరి రోజు కావడంతో అభ్యర్థుల నుంచి భారీ సంఖ్యలో నామినేషన్ లు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా : జయరామ్ నాయక్





**-ప్రచారంలో దూసుకుపోతున్న నందా తండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

మండలపరిధిలో నందా తండా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జయరామ్ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సేవాస్ఫూర్తి కలిగిన జయరామ్ నాయక్ అభ్యర్థిత్వానికి నందా తండ గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికున్న సమస్యలను తెలియజేస్తున్నారు. గ్రామ సమస్యలు తెలుసుకుంటూ, ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ,సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతానని మాట ఇస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ ప్రచారంలో అయన అయన మాట్లాడుతూ ఇప్పుడు నిర్ణయం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. గ్రామం మారాలంటే అభివృద్ధి రావాలంటే మంచి నాయకత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్య, ఆరోగ్యం, రహదారులు, తాగునీరు, యువత ఉపాధి సమగ్ర అభివృద్ధి ఈ లక్ష్యాలతో ముందుకు సాగుతానని, అందగా మన ఓటు.. మన గ్రామ... భవిష్యత్తు అభివృద్ధికి వేయాలని నమ్మకానికి మద్దతు ఇవ్వాలన్నారు. ప్రగతిశీల నందా తండ గ్రామపంచాయతీ కోసం ముందుకు రావాలని కోరారు. మనమందరం కలిసొస్తే మన గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు. జయరామ్ నాయక్ గ్రామ అభివృద్ధి కొరకు హామీ ఇచ్చిన తర్వాత గ్రామపంచాయతీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని ప్రజలు తెలిపారు.





## కళాపరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ఘంటశాల 103వ జయంతి

**పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్)**

అమర గాయకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య సంగీత దర్శకుడు ఘంటశాల వెంకటేశ్వరరావు 103వ జయంతిని స్థానిక స్టార్ చిల్డ్రన్స్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘంటశాల చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్టార్ చిల్డ్రన్ స్కూల్ కరస్పాండెంట్ జి.భాస్కరరావు అతిధులకు స్వాగతం పలికారు. అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో ఘంటశాల పాటలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. సినిమాలలో వేలాది పాటలు పాడి తెలుగు భాషకు, సాహిత్యానికి గొప్ప కీర్తి ప్రతిష్టలు పొందాయన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భాస్కర్ మాట్లాడుతూ తాము మిత్రులతో చిన్ననాటి నుండి ఘంటశాల వారి పాటలు వింటూ పెరిగామన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎండి. మంజూర్ ఖాన్ మాట్లాడుతూ ఘంటశాల పాటలు సినిమాహాల్ వద్ద రోజూ వింటూ ఎంతో ఆనందించామన్నారు. అంతటి మధుర గాయకుండు తెలుగువాడైనందుకు మనం గర్వపడాలన్నారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహమ్మద్, గాయకుడు సూతక్కి గాంధీ పాటలతో అలరించారు. భారతమాతకు జేజేలు పాట ఆకట్టుకుంది. పాల్వంచ కళాపరిషత్ కోశాధికారి టి. లింగమూర్తి, వందన సమర్పణ విజయవంతంగా పూర్తి అయింది.

## అభివృద్ధి మా ధ్యేయం.. ప్రజాసేవే మా లక్ష్యం..

- కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

అభివృద్ధి తమ ధ్యేయమని... ప్రజాసేవే తమ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం కరకగూడెం మండలంలో అయన విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు అలాగే గ్రామస్థాయి సమస్యల పరిష్కారం పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల నమ్మకం అని, అభివృద్ధి ద్యేయంగా ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాలు సమగ్ర అభివృద్ధి చెందుతాయన్నారు. కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను వారికి కేటాయించిన గుర్తులపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించుకొని గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.గ్రామాల అభివృద్ధి, పారదర్శక పాలన, గృహ నిర్మాణాలు, శుద్ధి నీటి సదుపాయం రోడ్లు–డ్రైనేజీ వంటి కీలక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోటీపీసీసీ సభ్యులు డాక్టర్. చందా సంతోష్ కుమార్ , మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మండల నాయకులు ఎర్ర సురేష్, కునుసోత్ సాగర్, సీనియర్ నాయకులు ఎట్టి నర్సయ్య కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**
**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు ఆర్ సి/ పినపాక,సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఆయన పినపాక మండలంలో పినపాక, భూపాలపట్నం గ్రామాల వద్ద గ్రామస్తులతో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇల్లులు అందుతున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అన్ని గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులను గెలిపించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మహిళలకు, బీసీలకు పెద్దపీట వేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసి సంఘాల నుంచి స్వాతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ బరిలో వినోద్

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**



ఆదివాసి గ్రామాల అభివృద్దే లక్ష్యంగా గ్రామ ప్రజలు సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఆళ్లపల్లి మండలం నుంచి ఒకే ఒకరు ఆదివాసి సంఘం నుంచి ముందుకు వచ్చి రాఘవపురం గ్రామపంచాయతీ సర్పంచ్ గా స్వతంత్ర అభ్యర్థిగా గొగ్గెల వినోద్ గురువారం రెండవ రోజు నామినేషన్ వేశామని సూర్య ప్రతినిధితో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుడుం దెబ్బ ఆదివాసి సంఘం తరుపున సామాజిక సేవ ప్రజా సమస్యలపై కట్టుబాటు గా పనిచేస్తానన్నారు. గ్రామంలో నిష్పక్షపాత రాజకీయాలకు తాను ప్రతీకగా నిలుస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.స్వాతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం పట్ల ఆదివాసీ యూత్ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన న్యాయవాది

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి న్యాయవాది స్వర్ణపాక సత్యనారాయణ గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎన్నికల రాజేందర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎండి జబ్బర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎస్ రంగనాథ్, పట్టణ నాయకులు ఎస్.కె నభి తదితరులు ఉన్నారు.

# తిరుమలకుంట బిఆర్ఎస్ అభ్యర్థి దూకుడు

- **ఇంటింటికీ ప్రచారం నిర్వహించిన మాడి ముత్యాలరావు**

**అశ్వరావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా, మండలపరిధిలోని తిరుమలకుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాడి ముత్యాలరావు గురువారం తన ఎన్నికల ప్రచారాన్ని వార్డ్ నెంబర్స్ తో కలిసి గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న తర్వాతే ఆయన ప్రచారం మొదలు పెట్టారు.బిఆర్ఎస్ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలతో కలిసి తిరుమలకుంట పంచాయతీలోని ప్రతి వీధిలోనూ, ఇంటింటికీ తిరిగారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనను గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారం ప్రారంభానికి ముందు ముత్యాలరావు మాట్లాడుతూ "ఈ రోజు నిజంగా మంచి రోజు. తిరుమలకుంట పంచాయతీ ప్రజల ఆశీర్వాదం ఈ రోజు నుంచే మాకు మొదలైంది. నేను గెలిస్తే పంచాయతీ రూపురేఖలు మారిపోతాయి. అభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రచారంలో గ్రామంలో ప్రధాన సమస్యలైనా పారిశుధ్యం, తాగునీరు, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు, పంచాయతీలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల్లో శిథిలమైన రోడ్లను బాగు చేయిస్తామని, వర్షాకాలంలో సమస్య లేకుండా పటిష్టమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. స్థానికంగా ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తామని,



ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పిస్తామని చెప్పారు.ఈ ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ముత్యాలరావు లాంటి యువ నాయకుడు సర్పంచ్‌గా వస్తేనే తిరుమలకుంట అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే నిధులు నేరుగా ప్రజల అవసరాలకు అందుతాయి. తనకు ఓటు వేసి మాడి ముత్యాలరావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి" అని ఓటర్లను కోరారు.పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో, ముత్యాలరావు ప్రచారంలో చూపించిన దూకుడు తిరుమలకుంటలో రాజకీయాన్ని వేడెక్కించింది.

# సమితి సింగారంలో గెలుపు మాదే

- **టిడిపి నేతల ధీమా**

**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)**

సమితి సింగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని గెలిచి తీరుతామని టిడిపి నేతలు ధీమా వ్యక్తంచేశారు. గురువారం స్థానిక టీడీపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మండల టిడిపి నేతలు మాట్లాడారు.టిడిపి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బచ్చల భారతి గెలుపు ఖాయమన్నారు.అసెంబ్లీ ఎన్నికల వాగ్దానం మేరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పినపాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహకరించిన విషయం విధితమే. అయినప్పటికీ ఎన్నికల వాగ్దానంగా సమితి సింగారం సర్పంచ్ సీటు టిడిపికి కేటాయిస్తారన్న ఒప్పందంలో భాగంగా ప్రస్తుత పంచాయతీ ఎలక్షన్ చివరి నిమిషం వరకు ఇచ్చిన మాట కోసం వేచి ఉన్నప్పటికీ కాలయాపన చేస్తూ వచ్చారన్నారు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుళ్లూరు హ్మయ్యను టిడిపి నాయకులు సంప్రదించగా ఇచ్చిన మాట కట్టుబడి కాంగ్రెస్ మద్దతు



తెలుపుతుందని భరోసా ఇచ్చారన్నారు. కావున కాంగ్రెస్, టిడిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బచ్చల భారతి తన ప్రచారాన్ని తడదైనా శైలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ప్రజలను ఓటు అభ్యర్థిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా అవినీతి అనే పదమే తెలియని పరిపాలన అందించిన బచ్చల భారతి మళ్లీ ప్రజల మధ్యకు వచ్చారన్నారు. గతంలో పారదర్శకత, నిబద్ధత, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేసిన ఆమెపై గ్రామస్థులకు మంచి నమ్మకం ఉందని.తెదేపా నాయకత్వం మద్దతుతో బచ్చల భారతి ఈసారి నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. అభివృద్ధి పనులలో ముందుండి పనిచేసిన ఆమె, మరోసారి ప్రజలకు చేరువై సేవచేసే అవకాశం ఇవ్వాలని మండల టీడీపీ నేతలు కోరారు.ఈ సమావేశంలో టిడిపి టౌన్ అధ్యక్షులు ఎలమాటి పూర్ణచంద్రరావు, మల్లిడి లోకేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, దారపనేని చెన్నకేశవులు దారపనేని హరికృష్ణ,చావా శ్రీదేవి,మద్దెల భద్రయ్య, విజయలక్ష్మి, బోళ్ళ ఆంజనేయులు, యార్లగడ్డ రాజా,ముక్కెర రాజేష్, బచ్చల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం : ఎంపీ రఘురామిరెడ్డి

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేద్దామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి గురువారం కోరారు. మండలంలోని విద్యానగర్ కాలనీ పరిధిలోగల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఎంపీ రఘురామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా టిపిసిసి సభ్యులు,సంవిధాన్ బచావో కో – ఆర్డినేటర్ జే.బీ శౌరీ తో పంచాయతీ ఎన్నికల ప్రక్రియపై చర్చించారు. కొత్తగూడెం నియోజకవర్గంలో రెండో విడత, మూడో విడత నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం బరిలో నిలిచిన అభ్యర్థులతో ఎన్నికల ప్రచారం చేపట్టి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు, ఓటర్లకు తెలియజేయాలని సూచించారు. పంచాయతీల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలని కార్యకర్తలకు సూచిస్తూ ప్రోత్సహించాలని ఎంపీ పేర్కొన్నారు.



అనంతరం ఎంపీకి ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఓ.బి.సి జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు జమ్మల రాజశేఖర్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షులు సురేష్ నాయక్,కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి గౌస్ మోహినుద్దీన్,మైనార్టీ టౌన్ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్, పాల్గొన్నారు.

# మండలంలో రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 12, వార్డులకు 80 నామినేషన్లు

-సహాయ ఎన్నికల అధికారి పూసం నీరజ



**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని 12 గ్రామపంచాయతీల వ్యాప్తంగా రెండో రోజు సర్పంచ్ స్థానాలకు ఆళ్లపల్లి నామినేషన్ కేంద్రంలో 4, మర్కోడు 8 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు రెండు నామినేషన్ కేంద్రాలు కలిపి 80 నామినేషన్లు గురువారం దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి పూసం నీరజ,మిషన్ భగీరథ డీఈ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పద్మావతి పాత్రికేయులకు తెలిపారు. అనంతరం నామినేషన్ స్వీకరణ కేంద్రాలను టేకులపల్లి సిఐ సత్యనారాయణ సందర్శించారు. నామినేషన్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని స్థానిక ఎస్సై సోమేశ్వర్ కు, పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గోల్డెన్ హావర్ పై అవగాహన.. డి.ఎస్.పి.



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని, గోల్డెన్ అవర్ పై ఇల్లందు డిఎస్ పి.ఎన్. చంద్రభాను, టేకులపల్లి సిఐ. బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ. ఆలకుంట. రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడారు.సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ గురైనట్లయితే ఒక గంట లోపల 1930 కి కాల్ చేయడం వలన, ఫ్రాడ్ చేసినటువంటి సొమ్ము తిరిగి అందించబడునని అన్నారు. దీన్ని గోల్డెన్ అవర్ అంటారు. పోలీసులము ఫోన్ చేసాం ,మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది. పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన ,అటువంటి వాటిని నమ్మవద్దని, మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు కు వెళ్లాలని తెలిపారు.పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు.మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే, మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి, బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి, చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో ,మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి ,అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# న్యూ డెమోక్రసీ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించి మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**
ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలం రొంపేడు గ్రామ పంచాయతీ నందు ఎంఎల్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ అజ్మీర శంకర్, అజ్మీర పార్వతి, ఎంఎల్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు భానోత్ దుగ్యా, బానోత్ పార్వతి, కిరణ్, రాంబాబు బల రాం, విజయ, సుక్కి పార్వతి శారద కిషన్, రాజు, దుగ్యా, బాల రాజు,వీరు, రవి ,రామచందర్, న్యూ డెమోక్రసీ పార్టీకి చెందిన 50 కుటుంబాలు భారత రాష్ట్ర సమితి పార్టీలోకి చేరి గులాబీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు , నియోజకవర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష లాంటిది తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పాలన అని, తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ హయాంలోనే నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. మారుమూల పల్లెలకు కూడా తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల సహకారంతో డిఎంఎఫ్టి నిధుల ద్వారా నియోజకవర్గంలో ప్రతి మారుమూల పల్లె ప్రాంతాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి ఆహ్వానం పలుకుతూ పార్టీ పునర్నిర్మాణంలో భాగంగా అహర్నిశలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు మండల ముఖ్య నాయకులు మూడ్ హనుమ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర భావ్ సింగ్, మరియు ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఇల్లందు మండల నాయకులు రాం బాబు,సోమన్న, గణేషు భార్గవ్, ధనరాజ్, కిరణ్, హరియా, పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను ఎన్నికల పరిశీలించిన సర్వేశ్వర్ రెడ్డి





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**
గ్రామపంచాయతీ ఎన్నికలు–2025 నామినేషన్ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి గురువారం జిల్లాలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. దీనిలో భాగంగా టేకులపల్లి, ఆళ్లపల్లి, గుండాల మండలాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. టేకులపల్లి మండలంలోని గంగారం, ఆళ్లపల్లి మండలంలోని ఆళ్లపల్లి, మార్కోడు గ్రామ పంచాయతీలు, గుండాల మండలంలోని మామకన్ను, గుండాల గ్రామ పంచాయతీలను పరిశీలించారు. అదేవిధంగా గుండాల ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ స్వీకరణ నిర్వహణ, అధికారులు చేపట్టిన ఏర్పాట్లు, అమలు చేస్తున్న నియమ నిబంధనలను పరిశీలకులు ప్రత్యక్షంగా పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా, ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్న విధానంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేస్తూ, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికలను పూర్తిగా నిష్పక్షపాత, స్వేచ్ఛా వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సర్వేశ్వర్ రెడ్డి ఆదేశించారు.ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికల కోడ్‌పై గ్రామాల్లో అవగాహన కార్యక్రమం

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో భాగంగా అశ్వరావుపేట పరిధిలోని పలు గ్రామాల్లోఅశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు, ఆయన సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా నారంవారి గూడెం, నారంవారిగూడెం కాలనీ, మామిళ్లవారి గూడెం గ్రామపంచాయతీ, రెడ్డిగూడెం గ్రామాలను పోలీసు అధికారులు సందర్శించారు.ఎన్నికల నియమావళి, మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్ గురించి గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలను వివరించారు. ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, శాంతి భద్రతలతో ఎన్నికలు జరగేలా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. నాగరాజు, సబ్‌ఇన్‌స్పెక్టర్ టి. యయాతి రాజు పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖీ సంభాషణ జరిపారు. ఎన్నికలు ఆచరణాత్మకంగా, నిజాయితీగా సాగేందుకు పోలీస్ విభాగం అన్ని ఏర్పాట్లు చేసిందని అధికారులు తెలిపారు.



# గ్యాస్ ప్రమాదల నివారణ, అప్రమత్తత పై అవగహన

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణపరిధి లో మేదర బస్తీ ఏరియా లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వంట గ్యాస్ వాడకం పై తాగు జాగ్రత్త ల పైబి హెచ్ పి గ్యాస్ వారు గురువారం అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఒకవేళ ఏమైనా అనుకోని ప్రమాదాలు జరిగితే పాటించాల్సిన చర్యలను నివృత్తి చేశారు.గ్యాస్ వాడే టప్పుడు గ్యాస్ లీక్ జ్ అయినా వెంటనే 1906 నెంబర్ కి డైల్ చేయండి. డైల్ చేస్తే మీ గ్యాస్ డీలర్ యొక్క మెకానిక్ వచ్చి మీ సమస్య నీ పరిష్కరిస్తాడు.మీ వంట గ్యాస్ కి వాడే సురక్ష రబ్బర్ ట్యూబ్ నీ ప్రతి ఒక్క వినియోగదారుడు 5 సంవత్సరాల ఒకసారి మార్చాలి.మర్చి నాట్లయితే ప్రమాదం నుండీ బయట పడవచ్చని తెలిపారు. సురక్ష రబ్బర్ ట్యూబ్ డీలర్ వద్దనే తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులకు గ్యాస్ వాడకం పై సందేహాలను అడిగి తెలుసుకొని వాటిని అర్థమయ్యేలా విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ యాజ మాన్యం, మెకానిక్, పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా చండీహోమం

**- అమ్మవారికి సువర్ణ పుష్పార్చన**

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని కేశవాపురం– జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనక దుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో పౌర్ణమి సందర్భంగా "చండీహోమం" యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొనివచ్చి, మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 13 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516/– రుసుము చెల్లించి చండీహోమంలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేసినారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించడమైనది.

**పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన**

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి )లో గురువారంను పురస్కరించుకొని అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవముగా సువర్ణ పుష్పార్చన నిర్వహించబడినది. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించబడినవి. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# వీకే కోల్ మైన్ ని సింగరేణి కార్మికులతో నడిపించాలి

**- టీ.బి.జి.కె.ఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ సింగరేణి కార్మికులతో నడిపించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీ.బి.జి.కె.ఎస్) రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ పేర్కొన్నారు. గురువారం రామవరం టీబీజీఎస్ ఆఫీస్ లో గడప రాజయ్య వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు.సత్తుపల్లికి డిప్యూటేషన్ పై వెళ్లిన వారందరిని వెంటనే వీకే కోల్ మైన్ కు తీసుకురావాలని కోరారు. సింగరేణిలో కార్మికుల దొంగ మాటలు చెప్పి గెలిచినా రెండు యూనియన్లు ట్రాన్స్ఫర్ డిప్యూటేషన్ పైరవిలకు పరిమితమైయ్యారని ఆరోపించారు. గత వందేళ్ల నుండి సింగరేణి ద్వారా కొత్తగూడెం ప్రాంతంలో సింగరేణి కార్మికులతో బొగ్గు తవ్వకాలు చేశారు. కొత్తగా ప్రారంభమైన వెంకటేష్ కోల్ మైన్ లో బొగ్గును ప్రైవేటు వారితో తవ్వకాలు చేయుట కొరకు సింగరేణి యాజమాన్యం ప్రయత్నలు చేస్తున్నారన్నారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వీకేసీఎంనీ సింగరేణి కార్మికులతోనే నడిపించాలని యాజమాన్యన్ని కోరతామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ కమిటీ మెంబర్ ప్రసాద్, ఈశ్వర్, బోరింగ్ శంకర్,బ్రాంచ్ సెక్రటరీలు రవివర్మ, తిరుపతి, అశోక్, పిట్ సెక్రటరిలు జివిస్.శ్రీనివాసరావు, జైపాల్, సూర్యనారాయణ, విజయ్ భాస్కర్, ఆంజనేయులు, రాంబాబు, అశోక్, తదితులు పాల్గొన్నారు.



# కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ ప్రతి పాఠశాలలో అమలు పరచాలి

- ఐటిడిఏ ఎడ్యుకేషన్ ఏసిఎంఓ రమేష్

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)**
కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు పరచాలని ఐటిడిఏ ఎడ్యుకేషన్ ఏసిఎంఓ రమేష్ పేర్కొన్నారు. గురువారం దమ్మపేట మండల పరిధిలోని ఏ హెచ్ ఎస్ చీపురుగూడెం పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అవ్వటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 10 వ తరగతి పూర్తి చేసిన తర్వాత ఉన్నత చదువులు చదివి,ఉన్నత స్థాయి కి చేరుకొని తల్లి దండ్రులకు,మీ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. పాఠశాల లో అమలు జరుగుతున్న ఉద్దీపకం కార్యక్రమం ను సమర్ధవంతం గా అమలు జరిపి భద్రాచలం ఐటిడిఏ పిఓ ఆకాంక్షలను నెరవేర్చాలని ఉపాధ్యాయులను కోరారు.పాఠశాల ఆవరణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.ఉపాధ్యాయులు అందరూ సమన్మయం తో పని చేసి పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ పెంటయ్య , హాస్టల్ వార్డెన్ వీరస్వామి,సీనియర్ ఉపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వర్లు, ప్రభాకర్, చీపురు గూడెం స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల ల పర్యవేక్షణ అధికారి ఎన్. నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.





# అర్ధరాత్రి ప్రజల దాహం తీర్చే నీటి ట్యాంకును కూల్చి వేత ..?

- ఎవరికి అడ్డముంది.. ఎవరికోసం కూల్చారు..?
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
కూల్చివేతకు అర్ధరాత్రి ముహూర్తం పెట్టి దారుణంగా మంచినీటి ట్యాంకుతో పాటు గుడి ప్రహరి గోడను దారుణంగా కూల్చివేశారు. ట్యాంకు ఎవరికి అడ్డు ఉంది..? ఎవరికోసం కూల్చిచేశారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు దాహం తీర్చే వాటర్ ట్యాంకును కూల్చివేసి పాపాన్ని మూట కట్టుకున్నారని ప్రజలు శాపనార్థాలు పెట్టారు. ఆర్టీసీ బస్టాండ్ మూలమలుపు వద్ద ప్రజల సౌకర్యార్థం కోసం గతంలో మంచినీటి వాటర్ ట్యాంకు నిర్మించారని కొంతమంది అయ్యప్ప భక్తులు వివరించారు. ఈ ట్యాంకు ఎవరికి అడ్డులేకున్నప్పటికీ బుధవారం అర్ధరాత్రి ఆర్టీసీ అధికారులు కక్షగట్టి కూల్చివేశారని పలువురు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యాపారస్తుడి కోసమే ఈ వాటర్ ట్యాంకును గుడి ప్రహరీ గోడను కూల్చివేసినట్లుగా కొంతమంది సామాజిక కార్యకర్తలు ఆరోపించడం గమనార్హం. ఈ అక్రమ కూల్చివేతలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా కొంత మంది భక్తులు వివరించారు.

# ప్రమాదానికి గురైన కాంట్రాక్ట్ కార్మికునికి ఆర్థిక సహాయం అందజేత



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**
సింగరేణి ఇల్లందు బంగ్లోస్ వద్ద డ్యూటీ కి వెళ్తున్న సమయంలో ఇటీవల కారు ప్రమాదానికి గురై తీవ్ర అస్వస్థత తో ఆస్పటల్ పాలైన పి లక్ష్మీనారాయణ అనే కాంట్రాక్ట్ కార్మికునికి గురువారం సింగరేణి కార్పోరేట్ సివిల్ అధికారులు,ఏఐటియుసి నాయకులు తోటి కార్మికులు కలసి విరాళాలు సేకరించి బాధితుని కుటుంబాన్నీ పరామర్శించి రూ 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే విరాళాలు ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసిన సింగరేణి అధికారులుకు,కాంట్రాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఏఈ కరుణాకర్ రెడ్డి ,బంగ్లోస్ సివిల్ సూపర్వైజర్ ప్రసాద్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణా ఫర్, ఎస్ శివ, జి రంజిత్, వెంకటేశ్వర్లు, రాము ,రాజు, కృష్ణమూర్తి ,సుశీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నైనికను అభినందించిన సెయింట్ మేరీస్ స్కూల్ యజమాన్యం

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**
ప్రకృతి హరితదీక్ష చేపట్టి... మొక్కలను నాటుతూ ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపుతున్న స్థానిక సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని నైనిక రజువాను స్కూల్ యాజమాన్యం అభినందించింది. గురువారం ఉదయం ప్రేయర్ మీటింగ్ సమయంలో పాఠశాల హెచ్ఎం సిస్టర్ రూబీ జ్ఞాపికను అందించి నైనికను అభినందించడంతో పాటు ఆమె తల్లిదండ్రులు దశరథ్ రజువా, ఝాన్సీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంఈవో ప్రభుదయాళ్ పంపించిన ప్రోత్సాహక బహుమతిని సిస్టర్ రూబీ చేతులమీదుగా ప్రదానం చేశారు. అనంతరం సిస్టర్ రూబీ మాట్లాడుతూ సింగరేణియన్, మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలు అందుకున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్.రాజశేఖర్ వద్ద హరిత దీక్ష చేపట్టిన నైనిక రజువా ఇటీవల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌తోపాటు డాక్టర్ మన్మోహన్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోనూ, కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో బహుమతి ప్రధానోత్సవం కి ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగరేణి సంస్థ సి ఎం డి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ప్రశంసలు అందుకున్న నైనిక రజువా మొక్కల ప్రాముఖ్యతను చాటుతూ మనం చెట్లని కాపాడక పోతే ఇలా మొక్కలని వీపున మోయవలసి వస్తది అని



తెలియచేస్తూ తను మొక్కను వీపున మోస్తూ చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుందని కొనియాడారు. తన ద్వారా మరికొంతమంది స్ఫూర్తి పొంది మొక్కలు నాటుతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ నైనిక ఇదే విధంగా మొక్కలు నాటడం, సంరక్షించడం తోపాటు అందరికీ ఆదర్శంగా నిలవాలని, భవిష్యత్ తరాలకు మొక్కల పెంపకాన్ని తెలియజేయాలని సిస్టర్ రూబీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెచ్ఎం నిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)**
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం నియోజకవర్గం పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి, పేద ప్రజల అభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ఓటర్లకు ప్రభుత్వం అందిస్తోన్న పథకాలను వివరించాలని ఎంపీ సూచించారు. అనంతరం ఎంపీ రామసహాయం రఘురామ రెడ్డి కొత్తగూడెం పట్టణంలో ముఖ్య నాయకులతో కలిసి రాత్రి వేళ అల్పాహారం సేవిస్తూ ముచ్చటించారు.



## సర్పంచ్ స్థానాలకు 20 నామినేషన్లు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్).**
గుండాల మండలంలో రెండవ రోజు గురువారం సర్పంచ్ స్థానాలకు 20 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అదేవిధంగా వార్డు స్థానాలకు 95 నామినేషన్లు దాఖలు అయ్యాయి. బుధవారం సర్పంచ్ స్థానాలకు మూడు నామినేషన్లు దాఖలు కాగా గురువారంతో కలిపి మొత్తం 23, బుధవారం వార్డు స్థానాలకు మూడు దాఖలు కాగా గురువారంతో కలిపి మొత్తం 98 స్థానాలకు నామినేషన్లు దాఖలు అయ్యాయి.

## చెక్‌పోస్టులను పరిశీలించిన అబ్జర్వర్ పి. లావణ్య






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-**
జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు–2025 నేపథ్యంలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణను మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు నియమితులైన ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ పి. లావణ్య గురువారం ప్రత్యేక పర్యటన చేపట్టారు. దీనిలో భాగంగా ఆమె మొరంపల్లి బన్జార్ ఎస్ ఎస్ టీ చెక్ పోస్ట్, యెదుల్ల బయ్యారం చెక్ పోస్ట్ ను సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన తనిఖీ వ్యవస్థ, వాహనాల పరిశీలన, నగదు–వస్తువుల కదలికలపై అమలు చేస్తున్న నియంత్రణ చర్యలను విపులంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు దోహదపడే విధంగా ఎన్నికల నిర్వహణ నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆమె పినపాక, మనుగూరు, కరకగూడెం, ఆశ్వాపురం మండలాల్లో పనిచేస్తున్న ఎన్నికల వ్యయ బృందాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల వ్యయ నియంత్రణ పారదర్శక ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమని పేర్కొన్నారు. వ్యయ పర్యవేక్షణ బృందాలు నిబంధనలకు అనుగుణంగా, ఎటువంటి ఆలస్యం లేకుండా, అత్యంత నిష్పాక్షికంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అనుమానాస్పద లావాదేవీలు, నగదు, మద్యం, విలువైన వస్తువుల రవాణాపై కఠిన నిఘా పెట్టాలని, ప్రజల సహకారాన్ని పెంపొందించేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ఎన్నికల వ్యయ పర్యవేక్షణలో సమన్వయం, సమాచార వినిమయం, చెక్‌పోస్టులలో అప్రమత్తత వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు

## ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**
ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని



కొనియాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి , లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి ప్రజల దాహం తీర్చే నీటి ట్యాంకును కూల్చి వేత ..?

**-ఎవరికి అడ్డముంది.. ఎవరికోసం కూల్చారు..?**
**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అయ్యప్ప మాలధారులు**



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
కూల్చివేతకు అర్ధరాత్రి ముహూర్తం పెట్టి దారుణంగా మంచినీటి ట్యాంకుతో పాటు గుడి ప్రహరీ గోడను దారుణంగా కూల్చివేశారు. ట్యాంకు ఎవరికి అడ్డు ఉంది..? ఎవరికోసం కూల్చివేశారంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు దాహం తీర్చే వాటర్ ట్యాంకును కూల్చివేసి పాపాన్ని మూట కట్టుకున్నారని ప్రజలు శాపనార్థాలు పెట్టారు. ఆర్టీసీ బస్టాండ్ మూలమలుపు వద్ద ప్రజల సౌకర్యార్థం కోసం గతంలో మంచినీటి వాటర్ ట్యాంకు నిర్మించారని కొంతమంది అయ్యప్ప భక్తులు వివరించారు. ఈ ట్యాంకు ఎవరికి అడ్డులేకున్నప్పటికీ బుధవారం అర్ధరాత్రి ఆర్టీసీ అధికారులు కక్షగట్టి కూల్చివేశారని పలువురు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యాపారస్తుడి కోసమే ఈ వాటర్ ట్యాంకును గుడి ప్రహరీ గోడను కూల్చివేసినట్లుగా కొంతమంది సామాజిక కార్యకర్తలు ఆరోపించడం గమనార్హం. ఈ అక్రమ కూల్చివేతలపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లుగా కొంత మంది భక్తులు వివరించారు.

# సమస్యాత్మక గ్రామాలను సందర్శించిన టాస్క్ ఫోర్స్ ఏసీపీ



ఖమ్మం (సూర్య బ్యూరో): గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ గురువారం కొణిజర్ల, లింగగుడెం గ్రామాలను సందర్శించి స్థానిక ప్రజలతో మాట్లాడారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగి ంచుకునేలా పోలీస్ యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుందని భరోసా కల్పించారు. ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులందరూ సామరస్యంగా ఉండాలి సూచించారు.

# ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి గడ్కరీతో భేటీ



ఖమ్మం (సూర్య బ్యూరో): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయ్యారు.ఎంపీ రవిచంద్ర గురు వారం సాయంత్రం పార్లమెంట్ ప్రాం గణంలోని గడ్కరీ ఛాంబరులో ఆయ న్ను కలిసి తెలంగాణలో తెలం గాణలోని ప్రధానమైన రోడ్ల విస్తరణ, అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.

# నిరుపేదలకు సేవా చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

## –జనరల్ బాడీ మీటింగ్‌లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ జగదీష్ వెల్లడి



ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

నిరుపేద కుటుంబాలకు గూడు,తిండి,విద్య,వైద్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు చేపట్టిందని క్లబ్ ప్రెసిడెంట్,మమత సూపర్ స్పెషాలిటీ ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ అన్నారు.గురువారం ఖమ్మం నగరంలోని గట్టయ్య సెంటర్ లో ఉన్న లయన్స్ క్లబ్ కార్యాలయంలో సభ్యులతో జనరల్ బాడీ సమావేశం ను నిర్వహించారు.ఈసందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ,ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో 50 విభిన్న సేవా కార్యక్రమాలు నిర్వహించి,నిరుపేదలకు తమ వంతుగా సేవ చేసినట్లు పేర్కొన్నారు.మహిళలకు కుట్టుమిషన్లు,నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,బ్లడ్ క్యాంపులు ఇతరేతర వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ముున్ముందు కూడా సభ్యుల సహకారంతో మరింత సేవ చేయదల్చినట్లు తెలిపారు.క్లబ్ గవర్నర్ ఆదేశాల మేరకు అన్నదానం,టీచర్స్ డే,మదర్స్ డే వంటి కార్యక్రమాల పలువురి సేవను గుర్తించి సన్మానించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా ఇరువురి మహిళలకు కుట్టు మిషన్లను లయన్స్ క్లబ్ ద్వారా పంపిణీ చేశారు.క్లబ్ కు ఆర్థిక చేయుతను అందించే వారిని,కొత్తగా సభ్యులుగా చేరిన పలువురికి మెమోంటోలు అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ జనరల్ బాడీ మీటింగ్ లో సెక్రెటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ దుర్గాప్రసాద్, సీనియర్ సభ్యులు విశ్వేశ్వరావు,డిపి రావు, రాఘవ రెడ్డి,డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు,డాక్టర్ కిషన్ రావు,గోంగూర వెంకటేశ్వరరావు(జీవి), కంభంపాటి నారాయణ,ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ సోమ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలి



ఖమ్మం (సూర్య బ్యూరో): గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజా వుగా, ఎలాంటి అవాం తరా లు లేకుండా జరిగేలా ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచ ేయాలని అడిషనల్ డీసీపీ లా %ం% అర్డర్ ప్రసాద్ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పురస్కరించుకొని ఖమ్మం డివిజన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలంలో ఎన్నికలకు నామినేషన్ వేసిన సర్పంచులు, వార్డ్ సభ్యుల అభ్యర్థులతో గణేష్ గార్డెన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, స్థానిక ఎన్నికలను అందరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి,, సిఐ ఉస్మాన్ షరీఫ్ పాల్గొన్నారు.



# జనతా ఫౌండేషన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఖమ్మంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్





ఖమ్మం (సూర్య బ్యూరో): జనతా ఫౌండేషన్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో జొన్నలగడ్డ హరీష్, ఎండి రఫీ మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ( టెన్నిస్ బాల్) పోటీలు ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ లో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాలెపు వెంకటరమణ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. డిసెంబర్ 4 నుండి 9 వరకు జరిగే ఈ టోర్నమెంట్ లో మొత్తం 26 క్రికెట్ టీంలు పాల్గొననున్నాయి. ఈరోజు జరిగిన ఆటలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఖమ్మంజిల్లా లైబ్రరీ టీం 8 ఓవర్లకు 61 పరుగులు చేయగా.. తర్వాత బ్యాటింగ్కు దిగిన గౌట్ హాస్టల్ బాయ్స్ టీం ఏడు ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించి విజేతలుగా నిలిచారు. డిసెంబర్ 7వ తేదీన డాక్టర్స్ టీమ్స్ పోటీ పడనున్నాయి. అదేరోజు అన్నదాన కార్యక్రమం...దాతల సహాయంతో ఏర్పాటు చేశారు. ఈ నెల 9న జరిగే కార్యక్రమంలో ట్రోఫీతో పాటు మొదటి బహుమతిగా రూ. 20,000, రెండవ బహుమతిగా రూ. 10000 విజేతలకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ సాయికుమార్, కార్ కేర్ సాయిరాం, పంది రాజ్ గౌడ్, ఆర్గనైజర్ షేక్ జలీల్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జూనియర్ కబడ్డీ జట్టుకు కిట్ల పంపిణీ

## – రాష్ట్రస్థాయిలో మెరిసేయాలని దయాకర్ రెడ్డి పిలుపు

ఖమ్మం (సూర్య బ్యూరో): మహబూబ్‌నగర్‌లో ఈ నెల 5 నుంచి నుంచి ప్రారంభమయ్యే జూనియర్ బాలుర తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈ నెల 5 నుంచి 7 వరకు జరిగే ఈ పోటీల్లో పాల్గొననున్న ఖమ్మం జట్టుకు తుంబూరు దయాకర్ రెడ్డి ప్రత్యేకంగా కబడ్డీ కిట్లను అందజేశారు .ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జట్టు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎక్కువమంది యువ క్రీడాకారులు ఎంపికయ్యేలా శ్రమించాలని సూచించారు. జట్టుకు మెరుగైన సాధన కోసం మ్యట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.

